# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ ప్రసారార్థం:**

**విజయవాడ,**
**తేది : 14 సెప్టెంబర్, 2018.**

## రైతాంగాన్ని ప్రయివేటు కంపెనీల దయాదాక్షిణ్యాలకు అప్పగించడానికే కేంద్రం ప్రకటించిన వ్యవసాయోత్పత్తుల సేకరణ నూతన విధానం

రైతులను కార్పొరేట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలేసే విలువ సంరక్షణ యోజన (ఎఎంఆర్వై) అనే కొత్త పథకాన్ని కేంద్ర క్యాబినెట్ సెప్టెంబర్ 12న ప్రకటించింది. రైతాంగ ఉత్పత్తుల్ని మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాలకి వదిలివేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన "ఈ–రైతు మార్కెట్" విధానం కూడా కంపెనీల ప్రయోజనాలకు ఉద్దేశించిందే తప్ప రైతుల ప్రయోజనాలను కాపాడేది కాదు. కనుక వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం "అన్నదాతల విలువ సంరక్షణ యోజన (ఎఎంఆర్వై)" పేరుతో ప్రకటించిన ఈ పథకం ప్రయివేటు కంపెనీల ప్రయోజనాల రక్షణ కోసమే తప్ప, రైతుల ప్రయోజనాల రక్షణ కోసం ఏమాత్రం కాదని పథకంలో పేర్కొన్నదాన్ని బట్టి స్పష్టమవుతోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం శాంతకుమార్ కమిటీ, నీతి ఆయోగ్ సూచనల మేరకు ఎఫ్‌సిఐ, మార్క్‌ఫెడ్, నాఫెడ్, ఆయిల్ ఫెడ్ వంటి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా చేయాల్సిన కొనుగోళ్ళను తగ్గించి వేసింది. నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు గత రెండు సంవత్సరాలలో మిర్చి, మొక్క జొన్న వంటి పంటల ధరలు పడిపోయిన సందర్భంలో పైన పేర్కొన్న సంస్థల ద్వారా కొనుగోళ్ళు సాగించకుండా రైతాంగాన్ని ప్రయివేటు వ్యాపారుల దయా దాక్షిణ్యాలకు వదిలివేసింది. దీంతో రైతులు గత సంవత్సరమే తీవ్రంగా నష్టపోయారు.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం బరితెగించి పథకం పేరుతో రైతాంగ ఉత్పత్తుల మార్కెట్‌ను పూర్తిగా మార్కెట్ శక్తులకే వదిలివేయడం మూలంగా రైతాంగం మరింతగా నష్టపోతారు. ఏకంగా ప్రయివేటు కంపెనీలే నేరుగా రైతుల వద్ద కొనుగోళ్ళకు వీలు కల్పించటం వల్ల, ప్రభుత్వ సంస్థలు ఇప్పటి వరకు నిర్వహిస్తున్న బాధ్యతల నుండి తప్పుకోవడం ఇప్పటి వరకు రైతాంగ రక్షణ కోసం ఉన్న ఏజెన్సీలను తొలగించి కంపెనీల దయాదాక్షిణ్యాలకు అప్పగించడమే.

ఇప్పటికే రిలయన్స్, టాటా, బిర్లా, అదానీ, ఐటిసి, బేయర్ కంపెనీలను వ్యవసాయోత్పత్తుల ఎగుమతి, దిగుమతి, రిటైల్ వ్యాపారాలలోకి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది. మార్కెట్‌లలో ధరలు పడిపోయినప్పుడు రైతాంగం లక్షల కోట్లు కోల్పోతున్నప్పుడు, ప్రభుత్వం సబ్సిడీల పేరుతో కేవలం 15 వేల కోట్లు మాత్రమే కేటాయించడం రైతాంగాన్ని దగా చేయడమే. "భవాంతర్, భుగ్తాన్ యోజన పథకం" పేరుతో మద్దతు ధరలు కల్పించే విధానాన్ని గాలికి వదిలేస్తున్నారు. అది కూడా పండిన లక్ష టన్నులు మార్కెట్‌లోకి వస్తే 25 టన్నులకు మాత్రమే ఈ పథకం ప్రకారం చెల్లిస్తారు. ఇది పూర్తిగా మోసపూరితమైన పథకం. దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి